TELTEL/2023/87917

# జనంవెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 02 సంచిక : 228 గురువారం 14 - 11 - 2024 ఎడిటర్ : సీతార్ల సురేష్ పేజీలు : 8 వెల : 6/-

## కులగణనపై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు



**జనంవెలుగు, న్యూ ఢిల్లీ:-** ఓబీసీలను విభజిస్తేనే కాంగ్రెస్‌కు ఆక్సిజన్ అని, అందుకే కుల రాజకీయాలు చేసేందుకు సిద్ధమైందని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కులగణన పేరుతో కొత్త కుట్రకు తెరలేపారని అన్నారు. బీసీలు ఐక్యంగా ఉంటేనే సేఫ్‌గా ఉంటారని సూచించారు. కాగా, మహారాష్ట్రలో అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేస్తామని కాంగ్రెస్ కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విషయం తెలిసిందే. దీనిపై ప్రధాని మోదీ స్పందించి కీలక వ్యాఖ్యలు చేశారు.

## రైతులను తీవ్రవాదుల్లా చూస్తున్నారు



**జనంవెలుగు, హైదరాబాద్:-** కొడంగల్లో జరిగింది కుట్ర కాదని బీఆర్ఎస్ నేత కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ వైఖరి వల్లే ఇలాంటి గొడవలు వస్తున్నాయి. ఆరు నెలలుగా కొడంగల్లో ఈ వివాదం కొనసాగుతోంది. కొడంగల్ రైతులు జైలుకు పోతే, స్థానిక ఎమ్మెల్యే రేవంత్ ఎక్కడున్నారు. సమస్య పరిష్కరించకుండా మహారాష్ట్రలో ఏం చేస్తున్నారు. టెర్రరిస్టుల మాదిరి మాజీ ఎమ్మెల్యే ను అరెస్ట్ చేస్తారా. డబ్బులు సంపాదించి మూటలు మోయడానికే సీఎం పదవా. రైతులను తీవ్రవాదుల్లా చూస్తున్నారు. నరేందర్రెడ్డిని అరెస్ట్ చేయలేదు. కిడ్నాప్ చేశారు. రేవంత్రెడ్డి అల్లుడి కంపెనీ విస్తరణ కోసమే భూసేకరణ. సురేష్ బీఆర్ఎస్ కార్యకర్త అనేది నిజం. అతడి భూమి కూడా ఈ ప్రాజెక్ట్లో పోతోంది. మా కార్యకర్త నాయకుడితో మాట్లాడితే తప్పేంటి. కొడంగల్ రైతులకు అండగా ఉంటామని అన్నారు.

## మీ నాలుగు తరాలొచ్చినా ఆర్టికల్ 370 పునరుద్ధరించలేరు



2 లో

# గవర్నర్ నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ

**జనంవెలుగు, హైదరాబాద్, నవంబర్ 13:-** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఫార్ములా ఈ రేసు ఉచ్చు బిగుస్తున్నది. తన శాఖ నుంచి పెద్ద మొత్తంలో నగదు విడుదల చేసినట్లుగా గుర్తించి ఈ కేసును నమోదు చేశారు. అయితే ఈ కేసును రేవంత్ సర్కారు సీరియస్ గా తీసుకుంది. కొంతకాలంగా కేటీఆర్ అరెస్టు ఖాయమంటూ ప్రచారం జరుగుతున్నది. ఇదిలా ఉంటే సోమవారం ఈ కేసు విషయంలోనే కేటీఆర్ ఢిల్లీ వెళ్లారని అధికార పక్షం ఆరోపిస్తున్నది. కేంద్ర పెద్దలను కలిసి వారి నుంచి రక్షణ పొందనున్నారని తెలిసింది. దీనిపై మంత్రులు సీతక్క, పొన్నం, పొంగులేటి సహా పలువురు నేతలు కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి బీ టీమ్ బీఆర్ఎస్ అని కవిత విడుదల విషయంలోనూ అదే జరిగిందంటూ చెప్పుకొచ్చారు. గవర్నర్ ఢిల్లీ పర్యటన నేపథ్యంలో కేటీఆర్ కూడా ముందుగానే ఢిల్లీకి చేరుకున్నారు.. కేంద్రంలో కీలకంగా ఉన్న కొందరు వ్యక్తులను కలిసినట్లుగా కాంగ్రెస్ ఆరోపిస్తున్నది. కేసుల మాఫీకే కేటీఆర్ ఢిల్లీకి వెళ్లాడని ఎద్దేవా చేశారు.

2 లో

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించాం

**అభివృద్ధి,సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు**

**రాష్ట్రంలో పండిన చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తాం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**హైదరాబాద్ నవంబర్ 13:-** ఇందిరమ్మ ఇండ్లు అంటే ఇందిరమ్మ రాజ్యం అని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ధరణి చట్టంతో భూములు ఉన్న అసములు అనేక ఇబ్బందులు పడ్డామని వారు చెప్పారు. అత్యధికంగా ఇండ్లకు సంబంధించిన అర్జీలు వచ్చాయని తెలిపారు..%దీ=ా% డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నమూనా చూపి ఎన్నికల్లో గెలిచారు. తప్ప కట్టించలేదు. 24లక్షల ఇండ్లను పేదలకు ఇస్తామని చెప్పాం. ఇస్తాం. 4వందల చదరపు అడుగుల ఇల్లు కట్టుకోవాలి.మొదటి విడతలో స్థలం ఉన్నవారికి నిర్మాణం కోసం ప్రభుత్వం డబ్బు ఇస్తుంది.గ్రామ సభలు నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుంది.విడతల వారీగా 5 లక్షల రూపాయలను ఇండ్ల నిర్మాణానికి ఇస్తాం.ఇంటికి మహిళ యజమాని పేరిట ఇవ్వాలనేది మా లక్ష్యం.అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే రోల్ మోడల్ గా ఉండే కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం తీసుకువస్తామన్నారు.ధరణిని విదేశీ సంస్థలు తాకట్టు పెట్టారు.దానిని నెల కిందట విడిపించాం.త్వరలో ఉద్యోగాల నియామకాలకు ఇచ్చిన మాట ప్రకారం భర్తీ చేస్తాం.2లక్షల రైతు రుణమాఫీ ఇంకా చేయాల్సి ఉంది. ఇందిరమ్మ రాజ్యంలో తొండిఆట ఆడం.మిగిలిన అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తాం.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో ఉన్న మాట వాస్తవం.అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళు.రాష్ట్రంలో పండిన చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తాం. BRS హాయంలో రైతులను జైల్లో వేసింది మరిచిపోయి.. రైతుల వద్దకు వచ్చి.. ధర్నాలు,నిరాహార దీక్షలు పోరాటాలు అవసరం లేదు.లగా చర్ల ఇష్యూ లో కాస్త ఓపిక పడితే ఒక్కొక్కటిగా బయటకి వస్తాయి.ప్రతిపక్షం మాదిరి తొందర అవసరం లేదు.

# పోరుబాటలో గులాబీ నేతలు

**బీఆర్ఎస్ ఆందోళన: కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

**దళిత బంధు రెండో విడత నిధుల విడుదలపై హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆందోళన**

**కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ పాదయాత్ర: రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**

**రామగుండంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ నిరాహార దీక్ష**

**ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలపై బీఆర్ఎస్ ప్రతిస్పందన: ప్రభుత్వంపై కఠిన ఆరోపణలు**

**హరీష్ రావు అలర్ట్: సీఎం రేవంత్ రెడ్డి, ఎన్నికల హామీలపై తీవ్ర విమర్శలు**

**రాష్ట్రంలో బీఆర్ఎస్ ఆందోళనల సీన్: రైతుల సమస్యలపై తీవ్రమైన దృష్టి**

**హుజురాబాద్, కోరుట్ల, రామగుండం: బీఆర్ఎస్ నేతలతో ప్రజా సమస్యలపై పోరాటం**

**రేవంత్ రెడ్డి పై హరీష్ రావు ఆరోపణలు: ఎన్నికల హామీలు తప్పనిసరిగా అమలు చేయాలి**

**బీఆర్ఎస్ ఆందోళనలు: ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు సుదీర్ఘ పోరాటం**

**జనంవెలుగు, కరీంనగర్, నవంబర్ 13:-** ఉద్యమాల ఖిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బిఆర్ఎస్ ప్రజా సమస్యలపై పోరుబాట పట్టింది. ఎక్కడికక్కడ కాంగ్రెస్ సర్కార్ తీరును ఎండగట్టే పనిలో నిమగ్నమయ్యింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో స్థానిక సమస్యలపై సమరశంఖం పూరించారు. దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే విడుదల చేయాలని హుజురాబాద్ లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దళితులతో కలిసి రెండు రోజుల క్రితం ఆందోళనకు దిగారు.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులకు బిఆర్ఎస్ తో పాటు దళితులకు మధ్య జరిగిన తోపులాటలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గాయాలపాలయ్యారు. ఈనెల 20 లోగా దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయకుంటే రణరంగమే సృష్టిస్తామని హెచ్చరించారు.రైతు సమస్యలపై కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మహా పాదయాత్ర చేపట్టారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల నుంచి జగిత్యాల వరకు పాదయాత్ర నిర్వహించారుపాదయాత్రలో ఎమ్మెల్యే సంజయ్ తో పాటు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

2 లో

## ఈ నెల 21, 22 తేదీల్లో భారత రాష్ట్రపతి నగరంలో పర్యటన

**ఏర్పాట్ల పై సమీక్షించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

**జనంవెలుగు, హైదరాబాద్, నవంబర్ 13:-** ఈ నెల 21, 22 తేదీల్లో భారత రాష్ట్రపతి రెండు రోజులపాటు నగరంలో పర్యటించనున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు మాన్యువల్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఆమె ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని అన్నారు.



2 లో

## కాషాయ దళపతి రేసులో నలుగురు

**జనంవెలుగు, హైదరాబాద్, నవంబర్ 13:-** రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఆ నలుగురు నేతల లాబీయింగ్ సంస్థాగత ఎన్నికలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. బూత్ స్థాయి నుంచి మొదలుకుని రాష్ట్ర, జాతీయ అధ్యక్షుడి వరకు ఎన్నికల ప్రక్రియ ద్వారా నియామకం జరగనుంది. డిసెంబర్ నెలాఖరున రాష్ట్ర అధ్యక్ష పదవికి, జనవరిలో జాతీయ అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగే అవకాశముంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడితోపాటు జాతీయ అధ్యక్షుడు ఎవరవుతారనే ఉత్కంఠ కాషాయ శ్రేణుల్లో కనిపిస్తోంది.



3 లో

## కలెక్టర్ పై దాడి.. స్పందించిన సీఎం రేవంత్



**జనంవెలుగు, హైదరాబాద్:-** వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ దాడి ఘటనపై సీఎం రేవంత్ స్పందించారు. ఈ రకమైన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నా. దాడుల వెనుక ఎంతవారు ఉన్నా ఊచలు లెక్కపెట్టాల్సిందే. దాడులు చేయించిన వారిని చేసిన వారిని ఎవరిని వదలము. ఇలాంటి దాడులు బిఆర్ఎస్, హయంలో జరిగితే కేటీఆర్ సమర్థిస్తారా? అధికారులపై దాడులను ఎందుకు ఖండించదు. అలాగే దాడి చేసిన వారిని ఎలా పరామర్శిస్తారు. అంటే దాడులను ప్రోత్సహించేందుకే పరమర్శలా అని ప్రశ్నించారు.

## ఓయూలో విద్యార్థుల నిరసన

**జనంవెలుగు, హైదరాబాద్:-** కొడంగల్ ప్రాంతం లోని రైతుల భూములను లాక్కొని అక్కడి రైతులను అక్రమ అరెస్టును,మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి అరెస్టు ను నిరసిస్తూ ఓయు ఆర్ట్స్ కళాశాల వద్ద బిఆర్ఎస్వి విద్యార్థి నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉంది కదా అని రైతులను కష్టపెట్టడం చాలా బాధాకరమని దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.అక్రమ అరెస్టు లు చేసిన రైతులను,మాజీ ఎమ్మెల్యే ను విడుదల చేసి కలెక్టర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఎంపీ డీకె అరుణ కొడంగల్ పర్యటనలో ఉద్రిక్తత



2 లో

**జనంవెలుగు, వికారాబాద్:-** ఎంపి డికె అరుణ బుధవారం నాడు కొడంగల్ కు వచ్చారు. ఆమెను మన్నెగూడ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. డికె ఆరుణ పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నేను ఎంపీగా నా నియోజకవర్గంలో పరామర్శించొద్దా..? నేను ఎంపీనీ నేను ఏ తప్పు చేశామని అడ్డుకుంటున్నారో చెప్పండి. ముఖ్యమంత్రి వల్లే జిల్లాలో లా & ఆర్డర్ సమస్య వచ్చింది. జిల్లా కలెక్టర్ ను కలిసేందుకు వెళ్తున్నాం. నేను నా నియోజకవర్గంలో ఎక్కడికైనా వెళ్లే హక్కు ఉంది. తన సొంత నియోజకవర్గంలో లా & ఆర్డర్ కంట్రోల్ చేసుకోలేక పోయారని అన్నారు.

TELTEL/2023/87917
జనంవెలుగు
www.janamvelugu.com, janamvelugu2023@gmail.com
అనునిత్యం అక్షరసత్యం



## గవర్నర్ నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ

ఇక గవర్నర్ నిర్ణయంపైనే అందరి దృష్టి నెలకొని ఉంది. మంత్రిగా పని చేసిన కేటీఆర్ ను అరెస్ట్ చేయాలంటే ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ 17 ఏ ప్రకారం గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే గవర్నర్ కు ఒక లేఖ రాసింది. అయితే అటార్నీ జనరల్ ను సంప్రదించిన అనంతరమే గవర్నర్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇక వీరిద్దరు ఈవిషయంలో కేంద్రాన్ని సంప్రదించిన తర్వాతే తుది ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉంటుంది. అయితే గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై చర్చ జోరుగా సాగుతున్నదిగతంలో రాష్ట్రంలో ఉన్న అనుభవాలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ కేటీఆర్ కు సహకరిస్తుందా.. లేదా అనేది అనుమానంగానే ఉంది. ఇప్పటికే కవిత విడుదల సమయంలో బీజేపీ సహకరించిందనే టాక్ వినిపించింది. ఇక చట్టం తన పని తాను చేసుకోనివ్వకుండా కేటీఆర్ అరెస్టును ఆపితే బీజేపీకి ఇబ్బందికర పరిస్థితి తలెత్తే అవకాశం ఉంది.అయితే, బీఆర్ఎస్ విలీనంపై ఏదైనా నిర్ణయం జరిగితే నే కేటీఆర్ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలా కాకుంటే కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ ఆదేశిస్తే బీఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలే అవకాశం ఉంది. ఏదేమైనా గవర్నర్ ఆదేశాలు రెండు, మూడు రోజుల్లో ఉండొచ్చని తెలుస్తున్నది. ఏదేమైనా ఫార్ములా ఈ రేసు కేసును రేవంత్ సర్కారు వదిలేలా లేదు.ఇక, ఇప్పటికే దూకుడుగా ముందుకు వెళ్తున్న ఏసీబీ ఈ కేసును మరింత సీరియస్ గా తీసుకుంది. ఈ కేసులో కేటీఆర్ అరెస్టు దాదాపు ఖాయమని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇదే జరిగితే బీఆర్ఎస్ కు పెద్ద దెబ్బ తగిలినట్లేనని భావిస్తున్నది.

## మీ నాలుగు తరాలొచ్చినా ఆర్టికల్ 370 పునరుద్ధరించలేరు:అమిత్ షా

**జనంవెలుగు, ఢిల్లీ:–** మహారాష్ట్రలో ఎన్నికలు సమీపిస్తున్నాయి. దీంతో ప్రధాన పార్టీలు ప్రచారంలో దూసుకుపోతున్నాయి. తాజాగా ముంబైలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో ఉగ్రవాదం, నక్సలిజం నిర్మూలించారని వ్యాఖ్యానించారు. రాహుల్, మీ నాలుగు తరాలొచ్చినా కశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ సాధ్యం కాదు, అని అన్నారు. బీజేపీకి రాజకీయ అధికారం కన్నా కశ్మీర్ సమస్యే హృదయానికి దగ్గరగా ఉంటుందన్నారు.

# పోరుబాటలో గులాబీ నేతలు

**బీఆర్ఎస్ ఆందోళన: కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

**దళిత బంధు రెండో విడత నిధుల విడుదలపై హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆందోళన**

**కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ పాదయాత్ర: రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**

**రామగుండంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ నిరాహార దీక్ష**

**ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలపై బీఆర్ఎస్ ప్రతిస్పందన: ప్రభుత్వంపై కఠిన ఆరోపణలు**

**హరీష్ రావు అలర్ట్: సీఎం రేవంత్ రెడ్డి, ఎన్నికల హామీలపై తీవ్ర విమర్శలు**

**రాష్ట్రంలో బీఆర్ఎస్ ఆందోళనల సీన్: రైతుల సమస్యలపై తీవ్రమైన దృష్టి**

**హుజురాబాద్, కోరుట్ల, రామగుండం: బీఆర్ఎస్ నేతలతో ప్రజా సమస్యలపై పోరాటం**

**రేవంత్ రెడ్డి పై హరీష్ రావు ఆరోపణలు: ఎన్నికల హామీలు తప్పనిసరిగా అమలు చేయాలి**

**బీఆర్ఎస్ ఆందోళనలు: ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు సుదీర్ఘ పోరాటం**

సంజయ్ కి సంఘీభావంగా పాదయాత్రలో మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు హరీష్ రావు, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ పాల్గొని ప్రభుత్వ తీరును నిరసిస్తూ రైతు సమస్యలపై ఏకరువు పెడుతూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని, ఎకరాకు 15 వేల చొప్పున రైతు బంధు ఇవ్వాలని, రైతుల పండించిన అన్ని పంటలకు బోనస్ 500 చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అసమర్థత వల్ల సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రారంభించక పోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యం అమ్ముకుని ఒక జగిత్యాల జిల్లాలోనే వంద కోట్ల వరకు నష్టపోయారని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా రైతు సమస్యలపై దృష్టి పెట్టి అన్నదాతలకు వెన్నుదన్నుగా నిలవాలని డిమాండ్ చేశారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్డు వెడల్పులో భాగంగా కూల్చి వేసిన ఇళ్ళకు, దుకాణాలకు పరిహారం ఇవ్వాలని రామగుండంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని... గోదావరిఖని, ఎన్టీపీసీ లో రోడ్డు వెడల్పులో ఇళ్ళు, దుకాణాలు కోల్పోయిన వారికి తగిన పరిహారం చెల్లించి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గం చూపాలని డిమాండ్ చేశారు. లేనిచో దశల వారీగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ పాదయాత్ర, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దళిత బంధు ఆందోళన, రామగుండంలో నిరసన కేవలం ట్రైలర్ మాత్రమేనని ముమ్ముందు 75 %వీవీ% సినిమా సీఎం రేవంత్ రెడ్డికి చూపిస్తామని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలను తరాజులో పెట్టి కొన్నట్లు కాదు.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలని నెరవేర్చే వరకు వదిలిపెట్టమని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి పాపాత్ముడు...క్షమించి ప్రజల్ని, రైతులను కాపాడుమని దేవుడిని వేడుకుంటున్నానని హరీష్ రావు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో బాండ్ పేపర్ లు, పార్లమెంట్ ఎన్నికల్లో దేవుళ్ళ మీద ఒట్లు పెట్టుకుని అబద్ధపు హామీలతో ఇచ్చి ప్రతి ఒక్కరిని మోసం చేశాడని ఆరోపించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించి, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రజలు తిరగబడక తప్పదని హెచ్చరించారు. రోజుకో చోట బిఆర్ఎస్ ఆందోళనలు ఎటువైపు దారితీస్తాయోనని సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# స్థానిక భాషల్లో ఇక మెడికల్ కోర్సులు

**జనంవెలుగు, భోపాల్, నవంబర్ 13:–** మెడిసిన్ చదలవాలంటే ఖచ్చితంగా ఇంగ్లిష్‌లోనే. కనీసం హిందీలో కూడా మెడిసిన్ అందుబాటులో లేదు. అందుకే కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ స్థానిక భాషల్లో మెడిసన్ చదువుకునేలా అవకాశాలు కల్పించాలని నిర్ణయించారు. హిందీతో పాటు పలు ప్రాంతీయ భాషల్లో ఈ వైద్య విద్యను అందిస్తామని చెబుతున్నారు. బీహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన బహిరంగసభలో ప్రధాని మోదీ ఈ ప్రకటన చేశారు. ఇప్పటికే లక్షకుపై ఎంబీబీఎస్ సీట్లను పెంచామని రాబోయే రోజుల్లో మరో 75వేల సీట్లను అందుబాటులోకి తెస్తామన్నారు. స్థానిక భాషలో వైద్య విద్య ప్రకటనను ప్రధాని మోదీ గతంలోనూ చేశారు. భారత నూతన విద్యా విధానం ప్రకారం భారతీయ భాషల్లో సాంకేతిక, వైద్య కోర్సుల బోధనను చేపట్టాల్సి ఉంది. ఇందులో భాగంగా మధ్య ప్రదేశ్ ప్రభుత్వం వైద్య పాఠ్య పుస్తకాలను హిందీలో విడుదల చేసింది. మధ్య ప్రదేశ్‌లో ఎంబీబీఎస్ కోర్సు కోసం హిందీని బోధనా మాధ్యమంగా ప్రవేశపెట్టేందుకు సన్నాహాల్లో భాగంగానే ఈ పుస్తకాలు విడదల చేశారు. తమిళనాడు ప్రభుత్వం తమిళంలో వైద్య విద్యా బోధన చేయాలనే డిమాండ్ చేస్తోంది. ఇంగ్లిషులో కంటే మాతృభాషలో విద్యా బోధన చేస్తే ఆలోచించడం, మననం చేయడం, హేతుపూర్వకంగా ఆలోచించడం, నిర్ణయాలు తీసుకోవడం సులభమని నిపుణులు మొదటి నుంచి చెబుతున్నారు. మాతృభాషలో సాంకేతిక కోర్సులను చాలా దేశాల్లో బోధిస్తున్నారు. జపాన్‌లో జపనీస్ భాషలోనే విద్య అంతా సాగుతుంది.అక్కడ ఇంగ్లిష్‌కు ప్రాధాన్యత ఉండదు. కానీ జపాన్ సాంకేతిక, పారిశ్రామిక రంగాల్లో మంచి విజయం సాధించందది. చైనా, రష్యా, జర్మనీ కూడా తమతమ భాషల్లోనే సాంకేతిక విద్యలను బోధిస్తున్నాయి. ప్రస్తుతం భారతదేశంలో 600కుపైగా మెడికల్ కాలేజీలు ఉన్నాయి. స్థానిక భాషలను ప్రవేశ పెడితే ఇతర రాష్ట్రాల్లో చేరేందుకు పెద్దగా అవకాశం ఉండదు. ఒక్క మెడిసిన్‌లోనే కాకుండా ఐఐటీ, ఐఐఎం వంటి ఉన్నత విద్యాసంస్థల్లో కూడా భారతీయ భాషల్లో కోర్సులను ప్రవేశపెడతామని గతంలో కేంద్రం ప్రకటించింది. తమిళం, తెలుగు, మరాఠీ, బెంగాలీ, మలయాళం, గుజరాతీ భాషల్లోకి ఇంజినీరింగ్ పుస్తకాలను అనువదించే ప్రయత్నాలను చేస్తున్నారు. ప్రధాని మోదీ ప్రకటించారు కాబట్టి వచ్చే రెండు, మూడేళ్లలో భారతీయ భాషల్లో కూడా వైద్య విద్య అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

## ఈ నెల 21, 22 తేదీల్లో భారత రాష్ట్రపతి నగరంలో పర్యటన

**ఏర్పాట్ల పై సమీక్షించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు అన్ని వేదికల వద్ద తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని MAUD శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖ ను ఆదేశించారు. డీజీపీజితేందర్,హెూం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, డీజీ అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్‌రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హరీశ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఎంపీ డీకే అరుణ కొడంగల్ పర్యటనలో ఉద్రిక్రత




**జనంవెలుగు, వికారాబాద్:–** ఎంపి డికె అరుణ బుధవారం నాడు కొడంగల్ కు వచ్చారు. ఆమెను మన్నెగూడ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. డికె ఆరుణ పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నేను ఎంపీగా నా నియోజకవర్గంలో పరామర్శించొద్దా..? నేను ఎంపీనీ నేను ఏ తప్పు చేశామని అడ్డుకుంటున్నారో చెప్పండి. ముఖ్యమంత్రి వల్లే జిల్లాలో లా & ఆర్డర్ సమస్య వచ్చింది. జిల్లా కలెక్టర్ ను కలిసేందుకు వెళ్తున్నాం. నేను నా నియోజకవర్గంలో ఎక్కడికైనా వెళ్లే హక్కు ఉంది. తన సొంత నియోజకవర్గంలో లా & ఆర్డర్ కంట్రోల్ చేసుకోలేక పోయారని అన్నారు. మేము ఏమైనా లా & ఆర్డర్ బ్రేక్ చేసే పని ఏమీ చేయడం లేదు. కలెక్టర్ ను కలుస్తామని అపాయింట్మెంట్ ఉంది. సీఎం రేవంత్ రెడ్డి వల్ల లా & ఆర్డర్ ప్రాబ్లం వచ్చింది. రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేయండి. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి వెళ్తే లా & ఆర్డర్ ప్రాబ్లమ్ రాదా..? ముఖ్యమంత్రి గారి అన్నను పంపిస్తారు.. ఎంపీగా నేను వెళ్లకూడదా..? ఇదెక్కడి దౌర్జన్యం.. రాష్ట్రంలో ఎంపీగా నా నియోజకవర్గంలో నేను పర్యటించొద్దా..? నేను స్టేషన్ లోకి ఎందుకు వస్తాను, నేనేం తప్పు చేశానని ప్రశ్నించారు.

## శంషాబాద్ లో అఘోరీ సందర్శన



**జనంవెలుగు, శంషాబాద్:–** శంషాబాద్ మండలంలోని పలు దేవాలయాలను అఘోరి నాగ సాధువు సందర్శించారు. శంషాబాద్ పట్టణంలోని ఎయిర్పోర్ట్ కాలనీలో హనుమాన్ దేవాలయంలో నవగ్రహాల ధ్వంసమైంది. సిద్ధాంతి కోట మైసమ్మ దేవాలయం, జూకల్ సౌడమ్మ దేవాలయాన్ని సందర్శించాను. శంషాబాద్ ఎయిర్పోర్ట్ కాలనీ వద్ద అగోరి మాతను పోలీసులు అడ్డుకున్నారు. హిందూ దేవాలయాలపై దాడులను ఖండిస్తూ అఘోరి సనాతన ధర్మాన్ని కాపాడాలంటూ ఇక్కడికి చేరుకున్నారు. ఆమె ఇక్కడికి రావడంతో చుట్టుపక్కల ప్రజలు భారీ చేరుకున్నారు. ఆ గోరిమాతను చూసి చాలామంది హేళనగా నవ్వారంటూ అఘోరి ఆగ్రహించి తన కారులో కి వెళ్లి కూర్చుంది. సనాతన ధర్మాన్ని కాపాడడంలో ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ ఐదు లీటర్ల పెట్రోల్ తీసుకువచ్చి ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించింది. ఆఘోరిని చూసేందుకు వచ్చిన ప్రజలను ఇక్కడి నుంచి వెళ్లిపొమ్మని చెప్పినా ఎవరు వెళ్లకపోవడంతో పోలీసులు ఒక దశలో లాఠీచార్జ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## రామగుండం పెద్దపల్లి మధ్య పట్టాలు తప్పిన గూడ్స్ రైలు



**జనంవెలుగు, కరీంనగర్:–** రామగుండం పెద్దపల్లి ల మధ్య గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. పన్నెండు బోగీలు పట్టాలు తప్పి బోల్తా పడ్డాయి. ఘటనతో రైల్వే ట్రాక్, విద్యుత్ లైన్ దెబ్బతిన్నాయి. దాంతో రైళ్ళ రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఐరన్ లోడ్ తో వెళ్తు గూడ్స్ ఓవర్ లోడ్ వల్ల ప్రమాదం జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. 44 బోగీలు గల గూడ్స్ లో 12 బోగీలు పట్టాలు తప్పాయి. ట్రాక్ పునఃరుద్దరించే పనిలో అధికారులు, సిబ్బంది వున్నారు. డిల్లీ చెన్నై ప్రధాన రైలు మార్గం కావడంతో ఎక్కడికక్కడ పలు రైళ్లు నిలిచిపోయాయి. పెద్దపల్లి లో సంపర్క్ క్రాంతి ఎక్స్ప్రెస్, భాగ్యనగర్ ఎక్స్ ప్రెస్ నిలిచిపోయాయి. కొత్తపల్లి స్టేషన్ లో చైన్నై నుంచి డిల్లీకి వెళ్ళే లక్నో ఎక్స్ ప్రెస్ ఆగిపోయింది. కాజీపేట బల్లార్షా మధ్య రైళ్లు దారి మళ్ళించారు. విజయవాడ నుంచి వచ్చే రైళ్ళు కాజీపేట పెద్దపల్లి కరీంనగర్ జగిత్యాల నిజామాబాద్ మీదుగా, నాగ్ పూర్ నుంచి సికింద్రాబాద్ వైపు వచ్చే రైళ్ళు నిజామాబాద్ మీదుగా దారి మళ్ళించారు.

## బతుకమ్మ కుంటను పరిశీలించిన హైడ్రా కమిషనర్



**జనంవెలుగు, హైదరాబాద్:–** హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుధవారం బతుకమ్మ కుంటలో పర్యటించారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి వచ్చామని స్థానికులకు చెప్పారు. ఇప్పటి వరకు ఉన్న ఏ ఒక్క నిర్మాణాన్ని కూడా కూల్చమని హామీ ఇచ్చారు. ఇప్పుడు ఉన్న కుంటను అభివృద్ధి చేసి చుట్టూ పార్క్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. తరువాత స్థానికులతో మాట్లాడి వెళ్లిపోయారు. హైడ్రా కమిషనర్ హామీతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు.

TELTEL/2023/87917
జనంవెలుగు
www.janamvelugu.com, janamvelugu2023@gmail.com
అనునిత్యం అక్షరసత్యం

# గులాబీ పార్టీ....ప్రాంతీయమా... జాతీయమా...

**కేటీఆర్ వ్యాఖ్యలతో బీఆర్ఎస్ ఆస్తిత్వంపై గందరగోళం**

**బీఆర్ఎస్ జాతీయ పార్టీగా మారిపోవడం లేదా? కేటీఆర్ వ్యాఖ్యలు చర్చ నడుపుతున్నాయి**

**ప్రాంతీయ పార్టీ వాదమే బీఆర్ఎస్ బలపెడుతుందా? కేటీఆర్ వ్యాఖ్యలపై వివాదం**

**బీఆర్ఎస్ ను టీఆర్ఎస్ గా మార్పు? పార్టీ మార్పు పై వాదనలు మొదలయ్యాయి**

**కేటీఆర్ ఢిల్లీలో చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ భవిష్యత్తుపై సందేహాలు**

**కేటీఆర్ - బీఆర్ఎస్: జాతీయ పార్టీ వాదం కాదా? ప్రాంతీయ పార్టీ హవా?**

**గులాబీ పార్టీపై కీలక పరిణామాలు: జాతీయ పార్టీల పై కేటీఆర్ వ్యాఖ్యలు**

**బీఆర్ఎస్ ఎక్కడికి? కేటీఆర్ వ్యాఖ్యలు, పార్టీ వృద్ధి ప్రణాళిక పై సందేహాలు**

**ప్రాంతీయ వాదం తిరిగి గులాబీ కేడర్ లో ప్రాముఖ్యత పొందుతుందా?**

**కేటీఆర్ వ్యాఖ్యలు: బీఆర్ఎస్ జాతీయ పార్టీగా నిలబడతుందా?**

**జనంవెలుగు, హైదరాబాద్, నవంబర్ 13:–** ఢిల్లీ పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన తాజా వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీ మనుగడపై మరోసారి పార్టీ శ్రేణులను గందరగోళంలో పడేశాయి. కేటీఆర్ ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేశంలో జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు మాత్రమే ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ మహారాష్ట్ర ప్రజలారా బీజేపీ, కాంగ్రెస్ కు ఓటు వేయకండి..ప్రాంతీయ పార్టీలకే ఓటు వేయండని కోరారు. ప్రాంతీయ పార్టీలను బలోపేతం చేయండని, బీజేపీని ఆపే దమ్ము కాంగ్రెస్ కు లేదని వ్యాఖ్యానించారు. ఉత్తర ప్రదేశ్, బెంగాల్ లో బీజేపీని నిలువరించింది ప్రాంతీయ పార్టీలేనంటూ చెప్పుకొచ్చారు. అయితే తాను వర్కింగ్ ప్రెసిండెంట్ గా ఉన్న బీఆర్ఎస్ పార్టీని ఆ పార్టీ అధినేత కేసీఆర్ జాతీయ పార్టీగా మార్చిన సంగతి కేటీఆర్ విస్మరించరా లేక ప్రాంతీయ పార్టీ వాదమే బీఆర్ఎస్ ను తిరిగి బలపేతం చేస్తుందన్న వ్యూహంతో మాట్లాడుతున్నారా అన్న గందరగోళంపార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.ఇది ఇలా ఉండగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంగా కేసీఆర్ 2001, ఏప్రిల్ 27న హైదరాబాద్‌లోని కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసమైన జలదృశ్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని స్థాపించారు. దేశంలో గుణాత్మక మార్పు తీసుకోస్తామంటూ 2022 అక్టోబరు 5న నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర సమితి సర్వసభ్య సమావేశంలో పార్టీ పేరును భారత్ రాష్ట్ర సమితిగా మారుస్తూ తీర్మానించారు. 2022 డిసెంబరు 22న తెలంగాణ శాసనసభ, తెలంగాణ శాసనమండలిలో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) ను భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) గా మారుస్తూ బులెటిన్ జారీ చేసింది. 2023 జనవరి 2న అవశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ తన స్థానిక విభాగాన్ని సృష్టించింది. మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పోటీ చేసింది. పలువురు జాతీయ, ప్రాంతీయ పార్టీల నాయకులతో ఖమ్మంలో బీఆర్ఎస్ ఆవిర్భావ సభ నిర్వహించారు. ఆప్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పు తెస్తామని, భూకంపం పుట్టిస్తామంటు కేసీఆర్ గర్జించారు. పార్టీ మార్పు తర్వాతా మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ తొలి విజయం సాధించింది. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఊహించని విధంగా ప్రతిపక్ష పార్టీగా అవతరించింది. పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క స్థానం గెలవకపోగా, పలుచోట్ల మూడో స్థానానికి పరిమితమైంది. ఈ ప్రభావంతో పొరుగు రాష్ట్రాల్లో విస్తరణపై కేసీఆర్ ప్రస్తుతం ఆసక్తి చూపడం లేదు.గతంలో అధికారంలో ఉండగా కేసీఆర్ కలిసిన...లేక ఆయనను కలిసిన ఇతర రాష్ట్రాల సీఎంలు, మాజీ సీఎంలు, జాతీయ, ప్రాంతీయ పార్టీల నాయకులలో ఒక్కరు కూడా అధికారం పోయాక ఆయన దరికి రాలేదు. దీంతో జాతీయ రాజకీయాల్లో కేసీఆర్ ఒంటరిగా మిగిలారు. అటు పార్టీ శ్రేణులు, నాయకులు కూడా తమకి బీఆర్ఎస్ పేరు కలిసి రాలేదని.. పార్టీ పేరును తిరిగి తెలంగాణ రాష్ట్ర సమితిగా మార్చాలని డిమాండ్ చేయడం మొదలుపెట్టారు. పార్లమెంటు ఎన్నికల్లోనూ కేటీఆర్, హరీష్ రావులు ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ తోనే తెలంగాణ ప్రయోజనాలు సాధ్యమవుతాయంటూ తిరిగి ప్రాంతీయ పార్టీ వాదాన్ని వినిపించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్ గా మారబోతుందన్న ప్రచారం బలపడింది. ఈ క్రమంలో ఢిల్లీ వేదికగా కేటీఆర్ మరోసారి బీఆర్ఎస్ పార్టీ ప్రాంతీయ పార్టీ అనేలా చేసిన వ్యాఖ్యలు అసలు బీఆర్ఎస్ పార్టీ జాతీయ పార్టీనా ప్రాంతీయ పార్టీనా అన్న గందరగోళాన్ని గులాబీ కేడర్ లో తిరిగి రగిలించాయి.

# కాషాయ దళపతి రేసులో నలుగురు

**జనంవెలుగు, హైదరాబాద్, నవంబర్ 13:–** రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఆ నలుగురు నేతల లాబీయింగ్ సంస్థాగత ఎన్నికలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. బూత్ స్థాయి నుంచి మొదలుకుని రాష్ట్ర, జాతీయ అధ్యక్షుడి వరకు ఎన్నికల ప్రక్రియ ద్వారా నియామకం జరగనుంది. డిసెంబర్ నెలాఖరున రాష్ట్ర అధ్యక్ష పదవికి, జనవరిలో జాతీయ అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగే అవకాశముంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడితోపాటు జాతీయ అధ్యక్షుడు ఎవరవుతారనే ఉత్కంఠ కాషాయ శ్రేణుల్లో కనిపిస్తోంది. అయితే రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఇప్పటికే నలుగురు నేతలు లాబీయింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ ఎవరు అవుతారనే దానిపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ఇప్పటికే బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ గా పనిచేసి.. ఇప్పుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా కొనసాగుతోన్న బండి సంజయ్ కు మరోసారి పార్టీ అధ్యక్ష పగ్గాలు దక్కుతాయనే టాక్ వినిపిస్తోంది. బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడు అయ్యాక పార్టీలో జోష్ వచ్చిందంటున్నారు ఆ పార్టీ నేతలు. ఆయన ఆధ్వర్యంలోనే దుబ్బాక, హుజురాబాద్ బైపోల్ లో విజయంతో పాటు గ్రేటర్ ఎన్నికల్లో సత్తా చాటామంటున్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మీద గట్టిగా పోరాడిన నేతగా సంజయ్ కు క్యాడర్లో గుర్తింపు ఉంది. ఇప్పుడు మళ్లీ గ్రేటర్ ఎన్నికలు వస్తుండటంతో పాటు పార్టీ అధికారంలోకి వచ్చేంత పటిష్టం కావాలంటే సంజయ్ ను అధ్యక్షుడిని చేస్తేనే బాగుంటుందన్న



అభిప్రాయాలున్నాయి.అసెంబ్లీ ఎన్నికలకు ముందు సడెన్ గా ఆయనను అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించడంతో బీజేపీ క్యాడర్ నిరుత్సాహానికి గురైంది. కట్టర్ బీజేపీ నేతగా.. మాస్ లీడర్ గా సంజయ్ కు యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. అందుకే అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయనను తప్పించడం వల్ల జరిగిన డ్యామేజ్ ను కంట్రోల్ చేసుకోవాలంటే తిరిగి మళ్లీ సంజయ్ నే ప్రెసిడెంట్ చేయాలన్న వాదన వినిపిస్తోంది.ఇక మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేరు బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. బండి సంజయ్ ని అధ్యక్షుడిగా తప్పించి.. కిషన్ రెడ్డికి బాధ్యతలు ఇచ్చే సమయంలోనే ఈటల ప్రెసిడెంట్ అవుతారని చర్చ జరిగింది. కానీ ఆయనకు బాధ్యతలు ఇవ్వలేదు. అయితే ఈటల రాజేందర్ ని పార్టీ ప్రెసిడెంట్ చేస్తే బీసీకి అవకాశం ఇచ్చినట్లు ఉంటుందని పార్టీ భావిస్తున్నట్లు టాక్.ఇక మరో నేత.. మెదక్ ఎంపీ రఘునందన్ రావు బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ రేసులో ఉన్నారు. ఆయన బీజేపీలో పుట్టి పెరిగిన నేత కాకపోయినా ఆ పార్టీలో చేరగానే సిద్ధాంతాలను అడాప్ట్ చేసుకుని..ఆర్ఎస్ఎస్ బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చిన నేతలా పార్టీ కోసం గళం వినిపిస్తుంటారు. అంతేకాదు ప్రశ్నించే గొంతుగా రఘునందన్ కు ప్రజల్లో గుర్తింపు ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా దుబ్బాకలో ఓడినా పట్టుబట్టి మెదక్ ఎంపీ టికెట్ తెచ్చుకుని గెలిచి సత్తా చాటారు రఘునందన్. ఇప్పుడు అధ్యక్షుడిగా అవకాశం ఇస్తే.. పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని ఆయన చెప్తున్నట్లు తెలుస్తోంది. బీజేపీ సీనియర్ లీడర్, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు కూడా పార్టీ అధ్యక్ష రేసులో ఉన్నారు. ఆయన పార్టీలో మొదటినుండి ఉన్న సీనియర్ నేత. గ్రేటర్ బీజేపీ ప్రెసిడెంట్ గానూ పనిచేసిన అనుభవం ఉంది. ఒకవేళ ఆయనకు పార్టీ ప్రెసిడెంట్ పగ్గాలు అప్పగిస్తే ఎలా ఉంటుందని కూడా అధిష్టానం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కూడా కాషాయ దళపతి రేసులో ఉన్నట్లు టాక్ నడుస్తోంది.ఆశావహులు ఎక్కువగా ఉండటంతో..సామాజిక సమీకరణాలు..రాజకీయ పరిస్థితులపై లెక్కలు వేసుకుంటుందట పార్టీ హైకమాండ్. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ నేతకు అవకాశం ఇస్తే బాగుంటుందనే దానిపై కసరత్తు చేస్తుందట. అధిష్టానం ఆలోచన ఎలా ఉన్నా నేతల లాబీయింగ్ మాత్రం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారానికి బీజేపీ హైకమాండ్ ఎలాంటి ముగింపు ఇస్తుందో చూడాలి.

## రైతుల కోసం న్యాయ పోరాటం

**అభ్యున్నతి కోసం బిఆర్ఎస్ ఉద్యమం**

**రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం**

**అబ్దుల్లాపూర్, జోహార్పూర్, దర్మోరా గ్రామంలో రైతులతో బిఆర్ఎస్ నాయకులు**

**జనంవెలుగు, లోకేశ్వరం:–** ముదోల్ నియోజకవర్గ బి ఆర్ఎస్ సమన్వయ కమిటీ నాయకులు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ సోమవారం లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్, జోహార్పూర్, ధర్మోరా గ్రామాలను సందర్శించారు. ఈ సందర్శనలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, వారి కష్టాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం రైతులను కంటికి రెప్పలా కాపాడుతూ ముందుకు తీసుకువెళ్లిందని, అయితే ప్రస్తుత ప్రభుత్వ పద్ధతిలో రైతులకు న్యాయం జరగడం లేదని ఆరోపించారు. పంటలు కష్టపడి పండించినా ధాన్యం నిల్వలు కదలడం లేదని, రైతులకు ప్రభుత్వమే శాపంగా మారిందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రైతులకు అండగా నిలుస్తుందని, వారి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ సభ్యులు రావుల పోశెట్టి, ఎర్రం మహేష్, ఈర్ల గణేష్, దాసరి ప్రవీణ్, తోట వినీత్ పలువురు రైతులు పాల్గొన్నారు.

# కలెక్టర్ పై దాడి కేసు

## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్

**జనంవెలుగు, వికారాబాద్:–** వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్రెడ్డిని పోలీసులు ఈ ఉదయం అరెస్ట్ చేశారు. హైదరాబాద్లోని కేబీఆర్ పార్క్లో మార్నింగ్ వాక్ చేస్తుండగా ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. కలెక్టర్ పై దాడి ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఓవైపు బీఆర్ఎస్ పార్టీ నేతల హస్తం ఈ దాడి వెనుక ఉందనే ఆరోపణలు వినిపిస్తుండగా తమపై కాంగ్రెస్ కుట్ర పన్నుతోందని గులాబీ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. దాడిలో పాల్గొన్న నిందితుల్లో ఒకరు పట్నం నరేందర్ రెడ్డితో ఎక్కువసార్లు ఫోన్లు మాట్లాడినట్లు పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో పట్నం నరేందర్ రెడ్డిని విచారించేందుకు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

## సమగ్ర కుటుంబ సర్వేపై అవగాహన సదస్సు



**జనం వెలుగు, సారంగాపూర్:** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని వంజర్ గ్రామంలో బుధవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆటపాటలతో గ్రామాన్ని సందడిగా మలిచారు. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే పై అవగాహన కల్పించేందుకు జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు డిపిఆర్వో ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సారథి సభ్యుడు, కళాకారుడు జితేందర్ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా అన్ని విధాలా అధికారులకు సహకరించాలని కోరారు. కుటుంబంలో పూర్తిగా తెలిసిన వ్యక్తి మాత్రమే అధికారులకు సరైన సమాచారం ఇవ్వాలని, ఇంటి వివరాలు చెప్పడమే సరిపోతుందని, సర్వే సమయంలో ఇంట్లోని అందరూ పనులు మానేసి ఇంట్లోనే ఉండాల్సిన అవసరం లేదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కడారి రఘునాథ్, ఎలిషెట్టి సుదర్శన్, శెనిగారపు నాగరాజు, జితేందర్, తోట లక్ష్మణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు



**జనంవెలుగు, నిర్మల్:–** నిర్మల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడులు చేసి జూనియర్ అసిస్టెంట్ షాకీర్‌ను అరెస్టు చేశారు. సర్వీస్ బుక్ ఎంట్రీ కోసం రూ.15,000 లంచం తీసుకుంటూ పట్టుబడిన షాకీర్ ఇప్పుడు అధికారుల విచారణకు ఎదుర్కొంటున్నాడు. జూనియర్ అసిస్టెంట్ భరత్ ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఈ దాడులు జరిగాయి. సర్వీస్ బుక్ ఎంట్రీ కోసం షాకీర్ డబ్బు డిమాండ్ చేయడంతో, భరత్ ఈ విషయాన్ని ఏసీబీ దృష్టికి తీసుకెళ్లాడు. ఈ సమాచారాన్ని అందుకున్న ఏసీబీ అధికారులు పక్కాగా పథకం రచించి, షాకీర్‌కు లంచం తీసుకుంటున్న సమయంలోనే పట్టుకోవడంతో ఆయన అరెస్టు అయ్యారు. ఈ ఘటన, జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులలో అవినీతిపై చర్చలకు దారితీసింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో అవినీతి మీద చర్యలు తీసుకోవడంలో ఏసీబీ కీలక పాత్రను పోషిస్తోందని ఈ కేసు మరోసారి రుజువు చేసింది. ఈ దాడిలో ఏసీబీ డీఎస్పీ వీవీ రమణమూర్తి. సీఐలు కృష్ణకుమార్, కిరణ్ రెడ్డిలతో పాటు వారి సిబ్బంది ఉన్నారు.

## ఆత్మహత్య కేసులో ఎస్పీ ప్రత్యేక దర్యాప్తు

**విద్యార్థిని ఆత్మహత్య కేసులో దర్యాప్తు వేగవంతం**

**ఎస్పీ జానకి షర్మిల రెండు సార్లు ట్రిపుల్ ఐటీలో పరిశీలన**



**జనంవెలుగు, బాసర:–** బాసర ట్రిపుల్ ఐటీలో మూడు రోజుల క్రితం జరిగిన విద్యార్థిని ఆత్మహత్య కేసు జిల్లా పోలీసులకు సవాలుగా మారింది. విద్యార్థిని ఆత్మహత్య పట్ల అనుమానాలు వెల్లువెత్తడంతో, నిజాన్వేషణ కోసం జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఈ కేసును అత్యంత సీరియస్‌గా తీసుకున్నారు. ఘటన జరిగిన రోజు రాత్రి హాస్టల్ గదిని పరిశీలించి, స్థానిక పోలీస్ సిబ్బంది, అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ నుండి పలు వివరాలు సేకరించారు. తాజాగా బుధవారం కూడా ఎస్పీ షర్మిల మరోసారి ట్రిపుల్ ఐటీని సందర్శించి, కేసు పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి సంఘ నాయకులపై పోలీసులు వ్యవహరించిన తీరుతోపాటు, విద్యార్థిని తల్లిదండ్రుల ఆరోపణలపై దృష్టిపెట్టారు. విద్యార్థిని ఫోన్ డేటా విశ్లేషణతో పాటు, సూసైడ్ నోట్ పై విచారణ జరుగుతోంది. విద్యార్థిని వ్యక్తిగత కారణాలతోనే ఆత్మహత్యకు పాల్పడిందా లేక ఇతర ఏమైనా కారణాలున్నాయా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా ఘటన జరిగిన రోజు విద్యార్థి సంఘం నేతలను ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ కర్రలతో చితకబాదిన కేసులు కూడా నమోదు చేశారు. విద్యార్థిని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ట్రిపుల్ ఐటీ అధికారులపై అనుమానాలు ఉన్నట్లు కేసులు నమోదయ్యాయి. జిల్లా పోలీస్ శాఖపై వచ్చిన విమర్శల నేపథ్యంలో ఈ కేసును ఎస్పీ ప్రత్యేకంగా పరిశీలిస్తున్నారు.

TELTEL/2023/87917
జనంవెలుగు
www.janamvelugu.com, janamvelugu2023@gmail.com అనునిత్యం అక్షరసత్యం

గ్రేటర్ న్యూస్

గురువారం
134- 11 - 2024



# రైతుల కోసం న్యాయ పోరాటం

**అభ్యున్నతి కోసం బిఆర్ఎస్ ఉద్యమం**

**రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం**

**అబ్దుల్లాపూర్, జోహార్పూర్, దర్మోరా గ్రామంలో రైతులతో బిఆర్ఎస్ నాయకులు**



**జనంవెలుగు, లోకేశ్వరం:–** ముదోల్ నియోజకవర్గ బి ఆర్ఎస్ సమన్వయ కమిటీ నాయకులు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ సోమవారం లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్, జోహార్పూర్, ధర్మోరా గ్రామాలను సందర్శించారు. ఈ సందర్శనలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, వారి కష్టాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం రైతులను కంటికి రెప్పలా కాపాడుతూ ముందుకు తీసుకువెళ్లిందని, అయితే ప్రస్తుత ప్రభుత్వ పద్ధతిలో రైతులకు న్యాయం జరగడం లేదని ఆరోపించారు. పంటలు కష్టపడి పండించినా ధాన్యం నిల్వలు కదలడం లేదని, రైతులకు ప్రభుత్వమే శాపంగా మారిందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రైతులకు అండగా నిలుస్తుందని, వారి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ సభ్యులు రావుల పోశెట్టి, ఎర్రం మహేష్, ఈర్ల గణేష్, దాసరి ప్రవీణ్, తోట వినీత్ పలువురు రైతులు పాల్గొన్నారు.

# కోర్టు కేసుల పరిష్కారంలో న్యాయవాదులు మరింత చేయుతనివ్వండి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల**




**జనంవెలుగు, నిజామాబాద్:–** బార్ అండ్ బెంచ్ సమన్వయంతో కక్షిదారులకు మెరుగైన న్యాయసేవలు అందించడం జరుగుతున్నదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు.న్యాయమూర్తులు, న్యాయవాదులు మరింత శ్రమిస్తే కక్షిదారులకు న్యాయఫలాలు మరిన్ని అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ కార్యాలయాన్ని సందర్శించిన ఆమె న్యాయవాదుల సమావేశంలో మాట్లాడారు.కోర్టుల ద్వారా సత్వర న్యాయాన్ని ఆశిస్తున్న న్యాయార్థుల ఆశలకు అనుగుణంగా కష్టిద్దామని అన్నారు.న్యాయవ్యవస్థ పనితీరులో పారదర్శకత ఎంతో ఉన్నదని, దానిని కాలానికి ,సమయానికి అనుగుణంగా మార్చుకుని. సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించుకుందామని పేర్కొన్నారు. ప్రజలకు అన్ని రాజ్యాంగ వ్యవస్థలకంటే న్యాయవ్యవస్థ పైనే ఎక్కువగా ఆధారపడుతారని,ఆ నమ్మకాన్ని దిగ్విణీకృతం చేద్దామని జిల్లాజడ్జి ఆశించారు. భారత సుప్రీంకోర్టు, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు దిగువ కోర్టులపై చాలా ఆశలు పెట్టుకున్నాయని, ఇక్కడ నే కోర్టుకేసులు పరిష్కారం అయితే ఎంతోమేలు కక్షిదారులకు చేసినవారం కాగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు మరింత ఎక్కువగా కలిసికట్టుగా, సమన్వయంతో పనిచేస్తే కోర్టులలో విచారణ దశలో ఉన్న కేసులను పరిష్కరించే వెలుసుబాటు లభిస్తుందని న్యాయవాదుల సహకారంతో గత మూడు సంవ్సరాలుగా జిల్లా ప్రజలకున్యాయ సేవలను అందిస్తున్నట్లు జిల్లాజడ్జి సునీత అన్నారు. బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ,న్యాయవాద సమాజం ఎల్లప్పుడు ప్రజలకు మెరుగైన, త్వరితగతిన న్యాయసేవలు అందించడానికి అవిరల కృషి చేస్తున్నదని తెలిపారు. జిల్లా ప్రజలకు జిల్లా న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టుతామని, కోర్టులలో న్యాయమూర్తుల కొరత, సిబ్బందికొరత ఉన్న చాలా కోర్టు కేసులు అనుకున్న దానికంటే ఎక్కువగానే పరిష్కారం అవుతున్నాయని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి తెలిపారు. సమావేశంలో అదనపు జిల్లాజడ్జి శ్రీనివాస్, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు,జూనియర్ సివిల్ జడ్జి లు ఖుష్బూ ఉపాధ్యాయ్, హరికృష్ణ, హరి కుమార్, చైతన్య, బార్ ఉపాధ్యక్షుడు పెండెమ్ రాజు,ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి దొంన్పాల్ సురేష్, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఫుల్ స్టాపేనా

ఒక వైపు రష్యా–ఉక్రెయిన్ యుద్ధం.. మరోవైపు, మిడిల్ ఈస్ట్‌లో ఇజ్రాయెల్ యుద్ధం.. ఇక, ఆసియాలో నార్త్ కొరియా, చైనాల రెచ్చగొట్టే చర్యలు.. ఇన్ని ఉద్రిక్తతల మధ్య మూడో ప్రపంచ యుద్ధం తప్పదేమో అనుకునే టైమ్‌లో అమెరికాలో ట్రంప్‌కు పెద్దన్న సీటు దక్కింది.

# ఇక కారు... సారు..ఎంటరు....

**ప్రత్యక్ష రాజకీయాలకు దూరమైన కేసీఆర్, ఇప్పుడు మళ్లీ యాక్టివ్!**

**ఫామ్ హౌస్ నుండి రాజకీయాన్ని మళ్లీ తీసుకొస్తున్న కేసీఆర్: పలు సంకేతాలు**

**కేటీఆర్‌పై వదిలిన అసంతృప్తి, కేసీఆర్ పోస్ట్-పాలన డెసిషన్!**

**కేసీఆర్ సొంత కారు నడుపుతూ పార్టీలో మార్పులు కలిగించే యత్నం**

**కేటీఆర్ కి తలనొప్పిగా మారుతున్న కేసీఆర్: పార్టీలో కొత్త సవాళ్లు**

**పార్టీ పగ్గాలు కేసీఆర్ చేతుల్లోనే: కేటీఆర్ వైఫల్యాలు, హరీష్ రావు అశక్తత!**

**కేసీఆర్ పార్టీ కంట్రోల్ కోసం మరింత యాక్టివ్? ఎన్నికల ముందు కీలక నిర్ణయాలు**

**కేటీఆర్ వైఫల్యాలతో పార్టీ నేతలకు అసంతృప్తి, కేసీఆర్ కొత్త కార్యచరణ?**

**ప్రజా పాలనపై కొత్త ఆలోచనలతో కేసీఆర్, ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు?**

**సీనియర్ నేతల విమర్శలు: కేసీఆర్ రాజకీయాల్లో పునరాగమనమా?**

**జనంవెలుగు, హైదరాబాద్, నవంబర్ 13:–** పదేండ్ల పాలన తర్వాత ప్రజా తీర్పుతో ఖంగుతిన్నారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. సీఎం కుర్చీలో నుంచి దిగిపోయాక.. పెద్దగా జనంలోకి రాకుండా ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యారు. తుంటి ఎముక శస్త్ర చికిత్స తరువాత ఆయన ఫాం హౌస్ లో పూర్తి స్థాయి విశ్రాంతి తీసుకున్నారు. కృష్ణ జలాల వాటా పై ఆయన స్టిక్ సహాయంతో నల్లగొండ బహిరంగ సభకు హాజరు అయ్యారు. తరువాత ఎండిన పంట పొలాలు పరిశీలించేందుకు రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్ర చేపట్టారు. తరువాత కూడా ఫాం హౌస్ కే పరిమితయ్యారు. అక్కడే కార్యకర్తలను కలుస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. ఈ క్రమంలో ప్రత్యక్ష రాజకీయాలకు కేసీఆర్ ఇక బై బై చెప్పనున్నారని జోరుగా చర్చ నడుస్తోంది. అసెంబ్లీ సమావేశాలకు ఒక్కసారి అలా వచ్చి..ఇలా వెళ్లిన కేసీఆర్.. మళ్లీ హాజరయ్యేందుకు ఆసక్తి చూపకపోవడం ఈ వాదనలు మరింత బలపరిచాయి.ప్రతిపక్ష పాత్ర 100 శాతం నెరవేరుస్తామని చెప్పిన కేసీఆర్ ఆ దిశగా అడుగులు మాత్రం వెయ్యక పోవడం విమర్శలకు మరింత బలాన్ని ఇచ్చాయి. ఆరోగ్య రీత్యా కొన్ని రోజులు ఫాం హౌస్ లో రెస్ట్ తీసుకుంటున్నారని.. పార్టీ శ్రేణులు భావించారట. తుంటి ఎముక శస్త్ర చికిత్స నుంచి పూర్తిగా కోలుకున్న తరువాత కూడా ఆయన మాత్రం ఫాం హౌస్ ను నుంచి బయటకు రాకపోవడంతో సొంత నేతలు కూడా ఇన్నాళ్లు మీమాంసలో ఉన్నారట. పాలిటిక్స్‌కి దూరంగా ఉంటూ వస్తున్న కేసీఆర్ కొన్ని నెలల తర్వాత మళ్లీ వార్తల్లోకి వచ్చారు. శనివారం ఎర్రవల్లి ఫామ్ హౌజ్‌లో పాలకుర్తి నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశమై.. ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన ఆయన.. ఆ తర్వాత కారు నడుపుతూ గులాబీ కార్యకర్తల్లో జోష్ కనిపించారు.మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తనయుడు కార్తీక్ రెడ్డిని పక్కన కూర్చోబెట్టుకొని మరీ.. ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలోని పంట పొలాలను పరిశీలించారు. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయ్. ఇదంతా చూస్తుంటే.. కొంతకాలంగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్న కేసీఆర్.. ఇప్పుడు నెమ్మదిగా కార్యకర్తలతో మీటింగులు, కారు డ్రైవింగ్‌లు చూస్తుంటే.. మళ్లీ జనంలోకి రాబోతున్నాననే సంకేతాలు ఇస్తున్నట్లు.. యాక్టివ్ అవుతున్నట్లు కనిపిస్తోంది. కార్యకర్తలతో భేటీ తర్వాత వారిలో ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు కేసీఆర్. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలతో విరుచుకుపడ్డారు. వచ్చే ఎన్నికల్లో వంద శాతం మళ్లీ బీఆర్ఎస్సే అధికారంలోకి వస్తుందని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఇలాంటి డైలాగులతో.. పార్టీ నుంచి క్యాడర్ జారిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.అయితే అనూహ్యంగా కేసీఆర్ ఇప్పుడు మళ్లీ యాక్టివ్ అవ్వడం వెనుక రీజన్ ఏంటని సర్వత్రా చర్చనీయాంశంగా మారిందట. కొంత కాలంగా పార్టీ కార్యక్రమాలన్నీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే చూస్తున్నారు. కేటీఆర్ వ్యవహార శైలి సీనియర్ నాయకుల్లో అసంతృప్తి కలిగిస్తుందట. వర్కింగ్ ప్రెసిడెంట్ గా పార్టీలో అన్ని తానై వ్యవహరిస్తున్న కేటీఆర్ కొందరిని మాత్రమే కలుపేసుకుంటూ పోతున్నారనే విమర్శను ఎదుర్కొంటున్నారట. ఈ తరహా శైలితో పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని పార్టీలో సీనియర్ లీడర్లు వాపోతున్నారట. ముఖ్యంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వైఖరితో పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని చర్చించుకుంటున్నారట. వారిని కేటీఆర్ ప్రోత్సహిస్తున్నారని కారు పార్టీ నేతల్లో జోరుగా గుసగుసలు నడుస్తున్నాయట.కొన్నాళ్లుగా.. డ్రగ్స్ ఆరోపణలు ఎదుర్కొంటున్న కేటీఆర్.. రీసెంట్ ఇష్యూ లతో తండ్రి కేసీఆర్‌కు తలనొప్పిగా మారారట. జన్వాడ ఫామ్ హౌజ్‌లో కేటీఆర్ బావమరిది పాకాల రాజు పార్టీ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ అవ్వడం.. కేటీఆర్‌పై వస్తున్న డ్రగ్స్ ఆరోపణలకు.. మరింత బలం చేకూరుస్తోందని అనుకుంటున్నారట. ఇప్పటికే.. బీఆర్ఎస్ హయాంలో డ్రగ్స్ కేసును తొక్కిపెట్టారనే విమర్శలున్నాయట. ఇప్పుడు.. ఈ



ఫామ్ హౌజ్‌లో పార్టీతో.. కేసీఆర్ అండ్ ఫ్యామిలీ తలెత్తుకోలేని పరిస్థితులు నెలకొన్నాయి.. కేటీఆర్ బదులు ఆయన డైరెక్ట్ గా మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ అవుతున్నారని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయట.అలానే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సున్నాకే పరిమితమవ్వడం.. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీని వీడడం కేటీఆర్ వైఫల్యాలను బయటపడుతుందని పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తుందట. గ్రేటర్ హైదరాబాద్ లో పార్టీ కార్యక్రమం నిర్వహిస్తే.. ఒకరు ఇద్దరు తప్పా , మిగిలిన ఎమ్మెల్యేలు ఎవరు పెద్దగా పాల్గొనడం లేదని.. కేటీఆర్ అన్నింటా ఫెయిల్ అవుతున్నారని వాదనలు వినిపిస్తున్నాయట. పార్టీలో డబుల్ షూటర్ గా పేరున్న హరీష్ రావు అటు అసెంబ్లీలో ఇటు బయట అధికార పక్షాన్ని డిఫెన్స్ చేస్తున్నప్పటికీ.. పార్టీ పగ్గాలు మాత్రం హరీష్ రావుకు ఇవ్వడం లేదట కేసీఆర్. సీనియర్ నేతలు అందరూ హరీష్ రావుకు పగ్గాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ.. కేసీఆర్ మాత్రం ఆదిశగా అడుగులు వేయడం లేదని అనుకుంటున్నారట. ప్రతిపక్ష నేతగా కేసీఆరే పూర్తిగా పార్టీ భాధ్యతలు తీసుకోవాలని భావిస్తున్నారట. అందుకే ఆయన యాక్టివ్ గా ఉన్నానని సంకేతాలు ఇచ్చేందుకే స్వయంగా కారు నడుపుతూ ముందు సీట్లో యువనేత కార్తీక్ రెడ్డిని కూర్చోబెట్టుకొని ఫాం హౌస్ లో తిరిగారని భావిస్తున్నారట. పూర్తిగా కోలుకున్న కేసీఆర్ తన సొంత కారు కంటే ముందు పార్టీ స్టీరింగ్ కారు ఎప్పుడు పట్టుకుంటారు అని పార్టీలో రాజకీయ విశ్లేషకులో జోరుగా చర్చ జరుగుతుందట. పార్టీ కారు స్టీరింగ్ కేసీఆర్ చేతిలోనే ఉండేలా.. రానున్న రోజుల్లో ప్రజల్లోకి వచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారని కూడా టాక్ నడుస్తోందట. మరో పదేళ్ల పాటు కేసీఆర్ చేతుల్లోనే కారు స్టీరింగ్ ఉంటుందని కూడా పార్టీలోని సీనియర్ నేతలు అభిప్రాయపడుతున్నారట.ఇక కొద్ది రోజుల్లోనే కేసీఆర్ జిల్లాల టూర్ కూడా చేపట్టే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్గాల నుంచి వినిపిస్తోందట. మరి ఈ వ్యవహారమంతా అటెన్షన్ గ్రాబ్ చేసేందుకు కేసీఆర్ ప్రయత్నాలా ? లేక కేటీఆర్ ని వైఫల్యంతోనే బాధ్యతలను మోసేందుకు సిద్ధం అయ్యారా ? అని చర్చ జరుగుతోంది. ప్రజా పాలనే ధ్యేయంగా సాగుతున్న కాంగ్రెస్ సర్కారుని కేసీఆర్ ఎలా డీల్ చేస్తారని కూడా చర్చ జరుగుతోంది.

# తూతూ మంత్రంగా సర్వే....

**హైదరాబాద్, నవంబర్ 13:–** తెలంగాణలో వారం రోజుల క్రితం ప్రారంభమయిన కులగణన సర్వే విషయంలో ఒకింత ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. కులగణన సర్వేలో వ్యక్తిగత వివరాలను కూడా అడుగుతుండటంతో వాటిని చెప్పేందుకు ప్రజలు నిరాకరిస్తున్నారు. ఫోన్ నెంబరు, ఆధార్ నెంబరు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. వ్యక్తిగత కుటుంబ వివరాలను చెప్పేందుకు కూడా పెద్దగా ఆసక్తి కనపర్చడం లేదు. కొందరు తప్పుడు సమాచారం ఇచ్చి సిబ్బందిని త్వరగా పంపుతున్నారని తెలిసింది. దీంతో కులగణన సర్వే ఏ మేరకు సక్సెస్ అవుతుందన్నది చూడాల్సి ఉంది. సమగ్ర సమాచారం లభిస్తుందా? అన్న సందేహాలు కలుగుతున్నాయి. ఫోన్ నెంబర్లు ఇచ్చేందుకు ఎక్కువ మంది ప్రజలు నిరాకరిస్తున్నట్లు ఎన్యుమరేటర్లు చెబుతున్నారు. అదే సమయంలో ఆస్తుల వివరాలను కూడా చెప్పేందుకు ముందుకు రావడం లేదు. ఆస్తుల వివరాలను తీసుకుని మీరు ఏం చేసుకుంటారన్న ప్రశ్నలు ప్రజల నుంచి వస్తున్నాయి. కొందరయితే నేరుగా తాము ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పేది లేదని ఖరాఖండిగా చెప్పేస్తున్నారు. మరికొందరు మాత్రం సమాధానాలను దాటవేసేందుకు ఎక్కువగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమగ్ర సర్వే కారణంగా తమకు ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు అందకుండా పోతాయోమోనన్న భయం ప్రజల్లో ఎక్కువగా కనిపిస్తుంది. అదేసమయంలో రేషన్ కార్డులను కూడా తొలగిస్తారన్న ప్రచారంతో పూర్తి సమాచారం చెప్పేందుకు ప్రజలు ముందుకు రావడం లేదు. ఒకటి కాదు రెండు కాదు.. 75 ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉంది. బీసీ డిక్లరేషన్ అయితే తమకు ఈ సర్వే వల్ల ఏం లాభం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నవంబరు 6వ తేదీ నుంచి కులగణన సర్వేచేపట్టినా ఇప్పటి వరకూ పెద్దగా సర్వే ముందుకు సాగకపోవడానికి ప్రధాన కారణం బీసీ కులగణన చేపడితే తమ వివరాలను ఎందుకు సేకరిస్తున్నారన్న ప్రశ్నలకు ఎన్యుమరేటర్లకు సమాచారం ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు.ఇరవై ఆరు రోజుల పాటు ఈ సర్వే కొనసాగుతుందని తెలిసినప్పటికీ ప్రజలు ముందుకు రాకపోవడానికి ప్రధాన కారణం తమకు ఏమాత్రం లాభం లేనిసర్వేకు ఎందుకు సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.

Edited, Printed, Owned and Published by SITHARLA SURESH at H.No. 1-42/8, Talveda, Nandipet (M), NIZAMABAD - 503 212 Telangana State and Printed at Kranthi Printing Press, 42/603/1/1-A, MJ Colony, Sreet No. 5, MJColony, Moulaali, Secunderabad, Telangana-500 040, RNI:TELTEL/2023/87917, Editor : SITHARLA SURESH E-mail : janamvelugu2023@gmail.com Ph : 9603322119.